# సీమ వార్త
తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 శనివారం 14 మార్చి 2026


## ప్రైవే(రే )టు...చూచి రాత ను చూసేదేవరు..!!



....పది పరీక్షల మాస్ కాపీయింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలి.

.... ర్యాంకుల కోసం మాస్ కాపింగ్ కు ప్రైవేటు ఒప్పందం.

..... తల రాతలు మార్పు కోసం చూచి రాతలు... అరికట్టకపోతే అనర్థాలే

ఓబులదేవరచెరువు (మార్చ్15)సీమవార్త:

ఈనెల 16న(సోమవారం) పదవవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయి.అయితే ఈ పరీక్షలలో మాస్ కాపీయింగ్ కు మార్క్ గా కొన్ని సెంటర్లు పేరుగాంచాయి. వీటిని అదుపు చేసేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.అయితే వీటిలో ఓడి చెరువు మండల కేంద్రంలోని సెంటర్లలో ప్రతి ఏడాది మాస్ కాపియింగ్ జోరుగా జరుగుతుందనే ప్రచారం గతం నుంచి ఉంది.మాస్ కాపీయింగ్ జరపడంలో ఇక్కడి కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి - మిగతా3లో

# రక్షణ కవచం రక్షణ చట్టం!






రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత నేతృత్వంలో భేటీ.

పాల్గొన్న....మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర..ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్.

అధికారులు.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున.

వర్చువల్ గా పాల్గొన్న లా జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వరరావు.

వర్చువల్ గా పాల్గొన్న మంత్రులు వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్య కుమార్ యాదవ్




పుట్టపర్తి డెస్క్ మార్చి 14 సీమ వార్త.

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ హామీలను నెరవేరుస్తున్నాం : త్వరలో బీసీ రక్షణ చట్టం కూడా తీసుకురాబోతున్నాం అని స్పష్టం చేశారు. చట్టం రూప కల్పనకు తుది రూపు ఇవ్వడానికే బీసీ మంత్రులతో కీలక భేటీ నిర్వహించిన్నట్లు తెలిపారు. ఇప్పటికే డ్రాఫ్ట్ సిద్ధం చేశాం కులం పేరుతోగాని, వృత్తి పేరుతో గాని దూషిస్తే కఠినచర్యలు తీసుకుంటాం అని అన్నారు. బీసీల నేను, మాన, ప్రాణాలకు భరోసా కల్పించేలా బీసీ రక్షణ చట్టాన్ని పటిష్టంగా రూపొందిస్తున్నాం అని స్పష్టం చేశారు. కోర్టుల్లో సైతం వీగిపోకుండా ఉండేలా న్యాయ నిపుణులతో సైతం చర్చించి డ్రాఫ్ట్ రూపొందిస్తున్నామన్నారు. చట్టం దుర్వినియోగం కాకుండా కూడా చూస్తున్నాం అని,దేశంలోనే తొలిసారిగా ఏపీలో బీసీ రక్షణ చట్టం అమలు చేయబోతున్నామని, బీసీలను అవమానంగా గాని, కించపరిచేలా గాని చూస్తే ఈ చట్టంతో కటకటాల్లోకి పంపుతాం 15 రకాల వేధింపులకు శిక్షలు ఖరారు చేయబోతున్నాం భేటీ వివరాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించాం అని పేర్కొన్నారు. చట్టం డ్రాఫ్ట్ పై బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 జోన్లో ఉన్న బీసీ సంఘాలు, ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయం సమ సమాజమే సీఎం చంద్రబాబు లక్ష్యం బీసీలకు గౌరవ ప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం బీసీల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు సంకల్పం బీసీలను అన్ని రంగాల్లో ముందు నిలపాలన్నదే మా లక్ష్యం : మంత్రి సవిత



# యోగ జ్ఞాన విద్యకు ఆయుధం..!!

బెస్ట్ యూనివర్సిటీలో... యోగి సైన్సెస్ మరియు ఇండియన్ నాలెడ్జ్ సిస్టం ప్రారంభం.

యూనివర్సిటీ చైర్మన్ భరత్ లాల్ మీనా ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం.

ముఖ్యఅతిథిగా హాజరైన... హరిద్వార్ పతంజలి విద్యాలయ ప్రొఫెసర్ వినోద్ కుమార్.




గోరంట్ల మార్చి 14 సీమ వార్త.

బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ యోగిక్ సైన్సెస్ & ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్‌ను యూనివర్సిటీ చైర్మన్ భరత్ లాల్ మీనా చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం మార్చి 14, 2026న తన క్యాంపస్‌లో స్కూల్ ఆఫ్ యోగిక్ సైన్సెస్ & ఇండియన్ నాలెడ్జ సిస్టమ్స్ ను స్టాట్ చేసినట్లు తెలిపారు.సాంప్రదాయ భారతీయ జ్ఞానాన్ని ఆధునిక శాస్త్రీయ విద్యతో అనుసంధానించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును చేసినట్లు తెలిపారు. ఇంటర్ డిసిప్లినరీ ఫ్రేమ్‌వర్క్‌లో యోగా మరియు భారతీయ జ్ఞాన సంప్రదాయాలలో విద్యా అధ్యయనం, పరిశోధన మరియు వృత్తిపరమైన శిక్షణను ప్రోత్సహించడమే ముఖ్య లక్షణం అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు హరిద్వార్‌లోని పతంజలి విశ్వవిద్యాలయం అలైడ్ & అప్లైడ్ సైన్స్ విభాగం నుండి ప్రొఫెసర్ వినోద్ కుమార్ కటియార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆధునిక శాస్త్రీయ విచారణతో యోగ జ్ఞానాన్ని ఏకీకృతం చేయడం వల్ల వ్యక్తిగత శ్రేయస్సు మరియు ప్రపంచ ఆరోగ్యం రెండింటికీ దోహదపడే శక్తివంతమైన జ్ఞాన పర్యావరణ వ్యవస్థను - మిగతా3లో

# అనంతలో... జనసేన జండా పండుగ..!!

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. అట్టహాసంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

జన సైనికులతో కిక్కిరిసిన గీతా మందిరం.

పాల్గొన్న పార్టీ జిల్లా అగ్ర నేత లు... అంకే ఈశ్వర్, కాయగూరల లక్ష్మి పతి, జయరామి రెడ్డి, పొదిలి బాబు రావు.






అనంతపురం, మార్చి 14( సీమ వార్త ):

జనసేన ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు, ఆహుడా చైర్మన్ టి.సి.వరుణ్, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య తదితరులు మాట్లాడుతూ 12 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం ఎన్నో అనుభవాలను నేర్పిందన్నారు. మా అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకోసం నిరంతరం ముందుకు సాగుతామని స్పష్టం చేశారు..ఇక నుండి జనంలోకి వెళ్లి క్షేత్రస్థాయిలో జనసేన సిద్ధాంతాలను వివరిద్దామని పిలుపునిచ్చారు. సభ్యత్వాలను 10 వేలకు పైబడి నమోదు చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం అని అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. మెగా మెడికల్ క్యాంపులో సామాన్య ప్రజలకు సైతం వైద్య సేవలు అందచేశారు. జనసేన నాయకులు, వీర మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు..

కౌలు రైతులు.. సామాజిక సేవకులు.. - మిగతా3లో

సీమ వార్త తెలుగు దినపత్రిక

# సమాజ మార్పు కోసమే... జనసేన ఆవిర్భావం.

.....గోరంట్ల లో ఘనంగా జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ వేడుకలు.

.... మండల కన్వీనర్ సంతోష్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు, ద్విచక్రవరం ర్యాలీ కేక్ కటింగ్.






**గోరంట్ల మార్చి 14 సిమ వార్త:** జనసేన పార్టీ ఆవిర్భవించి నేటికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13వ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా శనివారం గోరంట్ల మండల కేంద్రంలో మండల కన్వీనర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి చిలమత్తూరి వెంకటేష్, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు పాగుతోట వెంకటేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ నాగేష్, నియోజకవర్గ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, విరమహిళ కావేరి తదితరుల నేతృత్వంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా గోరంట్ల పట్టణంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణలో ఉన్న జనసేన జండా స్థూపం వద్ద జెండా ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం బడుగు బలహీన వర్గాల కోసం జనసేన పార్టీ ని స్థాపించిన పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని ప్రజా సమస్యలకి పరిష్కారం చూపుతూ ప్రజల అభిమానాన్ని పొందుతూ 2024లో కూటమి విజయానికి ముఖ్య పాత్ర పోషించడమే కాకుండా దేశ చరిత్ర లో ఏ పార్టీ లేనంతగా 100%స్ట్రైక్ రేట్ సాదించిన పార్టీ గా జనసేన పార్టీ చరిత్ర సృష్టించింది 2024 కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉప ముఖ్య మంత్రి గా పవన్ కళ్యాణ్ బాధ్యతలు తీసుకున్న తరువాత పంచాయతీ రాజ్ శాఖ ద్వారా అనేక అభివృద్ధి పనులు మారు మూల పల్లెలకు రోడ్లు పల్లెల్లో పల్లెబాట ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసారు చేస్తున్నారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు శోభ, మండల నాయకులు రాఘవేంద్ర. శ్రీనివాసులు. రాజు. నాగేంద్ర. గాజుల రమేష్.తిరుపాల్. డల్లే నరేంద్ర. మొండి రామాంజి. మహేష్. పవర్ స్టార్ బాబా. బాలు. గోవిందప్ప. శంకర. రెడ్డెప్ప సురేష్.సింగిరెడ్డి పల్లి రమేష్. మంజు. హేమంత్. గణేష్.మధు.ఉపేంద్ర. మల్లి. చరణ్. మూర్తి. జస్వంత్. ప్రకాష్. వికాస్.నాగభూషణ.సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలెం సుధాకర్ లక్ష రూపాయలు విరాళం...

- కలియుగ కర్ణుడు పాల్యం అంటూ కదిరి నియోజకవర్గ ప్రజలు ప్రశంసలు...

తనకల్లు, మార్చి 14 సీమ వార్త న్యూస్..

శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మ రథోత్సవంలో ప్రమాదం అయినవారికి 50000 మరియు నల్లచెరువు కృష్ణమూర్తి భార్య డెలివరీ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని 50000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన పాలెం సుధాకర్ శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మ రథోత్సవంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరం. ఈ ఘటనలో గాయపడి అనంతపురంలోని సిమ్స్ సవిర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పాలెం సుధాకర్ గారు పరామర్శించడం జరిగినది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భక్తులను వ్యక్తిగతంగా కలిసి, వారి ఆరోగ్య పరిస్థితిని పాలెం సుధాకర్ అడిగి తెలుసుకున్నారు. ధైర్యం చెప్పి ప్రమాదానికి గురైన వారు మరియు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



మెరుగైన వైద్యం అందించాలని, బాధితులు త్వరగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అక్కడి వైద్య బృందాన్ని కోరారు. కదిరి (ఖాద్రి) లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మ రథోత్సవం రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందింది. వేలాదిగా తరలివచ్చిన భక్తుల మధ్య రథం కదులుతున్న సమయంలో జరిగిన ఈ ప్రమాదం అందరినీ ఆందోళనకు గురిచేసింది. ఇలాంటి సమయంలో నాయకులు స్పందించి బాధితులకు అండగా నిలిచి ప్రభుత్వం నుంచి సహాయం చేయాలని కోరారు. ఆర్థిక సాయం కావంటే ముందుగా గుర్తుకు వచ్చేది పాల్యశీ సుధాకర్ అని, అన్నా అంటే నేను ఉన్నాను అంటూ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటూ ఉన్న అన్న కు ఆ కదిరి లక్ష్మి నరసింహ స్వామి ఆశీసులతో ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేయాలని ప్రజలు ఆయన సేవలను ప్రశశీసిస్తు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జనం కష్టం...అయన చెవిన పడితే సాయమే సమాధానం.

.... కదిలి తీరు కింద పడి గాయపడ్డ బాధితులకు పాల్యం సుధా అపన్న హస్తం.

.... కదిరి బాధితులకు రూ, 50 వేలు, మహిళ ఆపరేషన్ కు మరో రూ,50 వేలు సాయం.

కదిరి మార్చి 14 సీమ వార్త.





తన ప్రాంతంలో ఎవరికి కష్టం వచ్చినా అపర్ణ హస్తం కోసం ఎవరు ఏ సమయంలో నైనా ఫోను చేసిన జనం కష్టం ఆయన చెప్పిన పడిన సహాయమే సమాధానంగా స్పందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు పాల్యం సుధాకర్. కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తేరు చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న బాధితులకు నల్లచెరువు మండల వాసి సమాజ సేవకుడు, పారిశ్రామికవేత్త, బెంగళూరులో స్థిరపడ్డ పాల్యం సుధాకర్ తన వంతు బాధ్యతగా స్పందించి బాధితులను పరామర్శించి తక్షణసాయంగా రూ, 50 వేల నగదును అందజేసి తన మానవత్వాన్ని తన ప్రాంత ప్రజలపై తనకున్న మమకారాన్ని పాల్యం సుధాకర్ చాటుకున్నారు. అలాగే నల్లచెరువు మండలానికి చెందిన చేపల కృష్ణమూర్తి భార్యకు ఆపరేషన్ నిమిత్తం తన వంతు బాధ్యతగా మరో 50 వేలు ఆర్థిక సాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కొన్ని సంవత్సరాలుగా సుధాకర్ బెంగళూరులో ఏర్పడినప్పటికీ స్థానిక సొంత మండల వాసులపై ఆయనకున్న బాధ్యతను మమకారాన్ని ఆయన చేస్తున్న సేవలకు నిదర్శనంగా చెప్పవచ్చు.

# ఒక్కో అడుగు ముందుకు... జనంలోకి జనసేన.

..... కొత్త చెరువు లో....మార్కెట్ యార్డ్ చైర్మన్, జనసేన మండల అధ్యక్షులు పూల శివప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు.

....ముఖ్య అతిథిగా పాల్గొన్న..

నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్.





**కొత్తచెరువు మార్చి 14 సీమ వార్త:** స్థానిక కొత్తచెరువు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పూల శివప్రసాద్ అధ్యక్షతన స్థానిక మండల నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ పాల్గొని పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం, మండల కేంద్రంలోని నెహ్రూ కూడలి నందు బాణాసంచా పేల్చి, కేక్ కటింగ్ చేసి, నియోజకవర్గ నాయకులకు, జనసైనికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ 12 సంవత్సరాల క్రితం ఒక్కడితో మొదలైన పార్టీ ఈరోజు దాదాపు 13 లక్షల పైచిలుకు మంది సభ్యులతో పార్టీ బలపడిందని, పుట్టపర్తి నియోజకవర్గంలో కూడా జనసైనికులందరూ కష్టపడి పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చెయ్యాలని పిలుపునిచ్చారు. అలానే వ్యూహాలు పవన్ కళ్యాణ్ కి వదిలేయాలని అధ్యక్షుల మాటే శిరోధార్యంగా పనిచేయాలని సూచించారు.అనంతరం పూల శివప్రసాద్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి వర్యులు, మన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రజల కోసం పార్టీ పెట్టి నేటికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని, ఈ క్రమంలో పార్టీ ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని ఈరోజు రాష్ట్రంలో జనసేన పార్టీ లేకుండా రాజకీయం ఉండదు అనే రకంగా పార్టీ బలోపేతం అయిందని, కూటమి ప్రభుత్వంలో తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నడిపిస్తున్న శాఖల పనితీరు మరియు జరుగుతున్న అభివృద్ధిని గమనిస్తే ఆయనకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తాయని తెలిపారు. అలాగే మాలాంటి యువకులకు రాజకీయాలపై ఆసక్తి కల్పించి మమల్ని కూడా ప్రజలకు సేవ చేయడానికి పార్టీ ద్వారా అవకాశాలను కల్పించి, మరింత మందిని పార్టీకి ఆకర్షితులను చేస్తున్నారని, అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కూటమి లో జనసేన పోటీ చేసి స్థానాల్లో గెలిచేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లిసింగిల్ విండో డైరెక్టర్ దాసరి నారాయణ స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూల గోవర్ధన్, ఐటీ కోఆర్డినేటర్ విష్ణు వర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి హనుమంతు నాయక్, స్థానిక మండల నాయకులు పూల వెంకటేష్, గాజుల నాగేంద్ర, పూల రెడ్డప్ప, గూడ సోము, నరేంద్ర, చింతల ప్రసాద్, సమ్మెట నాగేంద్ర, మారుతి, ముత్యాల కరుణాకర్, పవన్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## కురు వంశ చరిత్ర ఆదివాసీలదే.

... గోరంట్లలో ఎరుకుల సంక్షేమ సంఘం నూతన కమిటీలు ఎన్నిక.

.... జిల్లా అధ్యక్షునిగా గోరంట్ల వాసి పివి చలపతి ఏకగ్రీవ నియామకం.





గోరంట్ల మార్చి 14 సీమ వార్త.

స్థానిక గోరంట్ల శ్రీ సరస్వతి విద్యా మందిరం ఆవరణంలో ఎరుకుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికల కార్యక్రమాల సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో ఎరుకల కులస్తులు పాల్గొని జిల్లా, నియోజకవర్గ మరియు మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**జిల్లా అధ్యక్షునిగా పీవీ చలపతి..**

ఏరుకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా గోరంట్ల పట్టణానికి చెందిన పీవీ చలపతిని సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు జిల్లా ఉపాధ్యక్షుడిగా గంగాధర తదితరులను నియమించారు.

**నియోజకవర్గ నూతన కమిటీ...**

పెనుగొండ నియోజకవర్గం
ప్రెసిడెంట్ ఏ గంగాధర్
వైస్ ప్రెసిడెంట్ యు శ్రీనివాస్
జనరల్ సెక్రెటరీ వైజి గంగాధర్
ఆర్గనైజింగ్ సెక్రటరీ
వై నర్సింహులు, సెక్రెటరీ ఏ మూర్తి
జాయింట్ సెక్రెటరీ నాగరాజు
గోరంట్ల మండలం గౌరవ అధ్యక్షులు శ్రీ వన్నప్ప అధ్యక్షులు యు శ్రీనివాసులు
ఉపాధ్యక్షులు రమణప్ప సెక్రటరీ ఎస్ నాగరాజు
జాయింట్ సెక్రెటరీ వెంకటేష్
ఆదినారాయణ,అస్వంతప్ప
ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాకే అంజి
గోరంట్ల టౌన్ ప్రెసిడెంట్ ం నరసింహప్ప వైస్ ప్రెసిడెంట్ ఎస్ కుల్లాయప్ప
జనరల్ సెక్రెటరీ సురేష్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరి
జాయింట్ సెక్రెటరీ బాలకృష్ణ లను నియమించారు. ఈ నేపథ్యంలో జిల్లా అధ్యక్షులు గా పి.వి. చలపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.అదే విధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎరుకల గంగాధర్ గుమ్మయగారిపల్లి సమావేశంలో జిల్లా అధ్యక్షులు వారు శ్రీపి.వి చలపతి సమావేశంలో ప్రసంగిస్తూ భగవంతుని పుణ్యమా అని ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మనకు పెట్టిన భిక్ష రిజర్వేషన్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినిగ పరుచుకోవాలని తెలిపారు. కురువంశ చరిత్ర ఆదివాసులదేనని పేర్కొన్నారు. సంఘం అభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## లేపాక్షి సాంస్కృతిక కార్యక్రమాల్లో... దేవి స్వామికి సత్కారం.

....లేపాక్షిలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు





**గోరంట్ల మార్చి 14 సీమ వార్త:** వారసత్వ సంపదగా ప్రసిద్ధి చెందిన లేపాక్షిలో శనివారం వీరభద్ర అన్న ప్రసాదం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వీరభద్ర అన్న ప్రసాదం సేవా ట్రస్ట్ (లేపాక్షి) మరియు శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ , అండ్ కల్చరల్ ట్రస్ట్ (గుమ్మయ్యగారిపల్లి) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. బెంగళూరుకు చెందిన కళాకలవరం సంస్థ నృత్యకారులు పలు అంశాలపై నాట్య ప్రదర్శనలు ఇచ్చి సభికులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా మహాగణపతి భరతనాట్యాన్ని నర్తకి విష్ణుప్రియ అద్భుతంగా ప్రదర్శించగా ప్రేక్షకులు ప్రశంసలు కురిపించారు. వివిధ సాంప్రదాయ నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మారెమ్మ దేవి సేవా ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ బి. దేవరాజ్, కళాకలవరం సంస్థ సభ్యులు డాక్టర్ నాగేంద్రనాథ్, వీరభద్ర అన్న ప్రసాదం సేవా ట్రస్ట్ సభ్యులు రామాంజనేయులు, రాంప్రసాద్, అంజన రెడ్డి, సాయినాథ్ రెడ్డి, చరణ్ కుమార్, గురిగిరెడ్డి, రవీంద్రనాథ్, వీరన్న, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా కళాకారులను నిర్వాహకులు అభినందించారు.

## సీఏ ఫౌండేషన్ కు ఎంపికైన సోమందేపల్లి విద్యార్థి.




**పెనుకొండ మార్చి 14 సీమవార్త:** సోమందేపల్లికి చెందిన కొట్నూరు ఆదినారాయణ కుమారుడు కొట్నూరు లోక్నాథ్ సీఏ ఫౌండేషన్ కు ఎంపికైనట్లు తెలిపారు.హైదరాబాద్ లోని లక్ష్య కాలేజ్ ఆఫ్ కామర్స్ లో శిక్షణ తీసుకుని సీఏ ఫౌండేషన్ పరీక్ష రాయగా ఇటీవల ఫలితాలు వచ్చాయి.పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి సీఏ కోర్సులో చేరడానికి ర్యాంకు సాధించాడు.తన కుమారుడు సీఏ కోర్స్ లో ర్యాంకు సాధించడం పట్ల తండ్రి ఆదినారాయణ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం



**ఓబులదేవరచెరువు (మార్చ్15)సీమవార్త:** మండలంలోని మారేవాండ్లపల్లిలో ఇల్లు దగ్ధమై తీవ్రంగా నష్టపోయినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.మంటలు అధికంగా చెలరేగి ఇంట్లో ఉన్న రూ.42వేల నగదు, జత బంగారు కమ్మలతో పాటు 3.5 లక్షలు విలువైన వ్యవసాయ బోరు మోటారు ఇతర సామాగ్రి మంటల్లో కాళీ పోయినట్లు బాధిత కుటుంబ సభ్యులు నీలి శివప్ప తెలిపారు.తమ సమీప బంధువుల అంత్యక్రియలకు వెళ్లి తిరిగి ఇల్లు చేరుకోవడంలోపే తమ ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయిందని బాధితులు వాపోయారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, బంధువులు కోరారు.

## 16 నుండి ఒంటిపూట బడులు ప్రారంభం

అమరాపురం మార్చి 14 సీమవార్త



మండల పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులను ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. 16వ తేదీ నుండి ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల వరకు పాఠశాలలను నిర్వహించాలని ఎంఈఓ తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు దీనిని దృష్టిలో ఉంచుకొని సకాలంలోపాఠశాలలకు వచ్చే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని ఆయన తెలిపారు. మధ్యాహ్నం భోజనం పిల్లలకు వండించిన తర్వాతే పిల్లలను ఇంటికి పంపిస్తామని. సకాలంలో విద్యార్థిని తల్లిదండ్రులు వచ్చి తమ పిల్లలను ఇంటికి తీసుకువెళ్లాలని మండల విద్యాధికారి కోరారు. ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని తమ పిల్లలపట్ల జాగ్రత్త తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు 16 నుండి ప్రారంభమవుతాయని సకాలంలో విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్దకు విచ్చేసి బాగా పరీక్షలు రాయాలని ఆయన పేర్కొన్నారు.

## 16 నుండి 10 తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం



**అమరాపురం మార్చి 14 సీమవార్త:** అమరాపురం మండలం కేంద్రంలోని పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు.16 నుండి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చక్కటి వాతావరణం కలిగినటువంటి పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మూడుపి ఎం శ్రీ ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో డాక్టర్లు కూడా నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని పరీక్ష కేంద్రానికి దాదాపుగా 300 మీటర్లు జెరాక్స్ సెంటర్లను మూసివేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై వలీభాష తెలిపారు. పరీక్షలు ప్రారంభమైన తర్వాత ఇతరులు పరీక్ష కేంద్రాలలో అనుమతించకూడదని ఈ సందర్భంగా కోరారు.

## పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లకు సర్వం సిద్ధం.. ఎంఈఓ



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ.

**గాండ్లపెంట, మర్చి 14 సీమవార్త...:** ఈనెల 16 నుంచి అనగా సోమవారం నుంచి జరగనున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి కృష్ణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ శనివారం మండల కేంద్రమైన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కటారు పల్లి వద్ద గల కస్తూరిబా గురుకుల పాఠశాలను ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన తాగునీరు, కూర్చోడానికి బల్లలు, ఫ్యాన్లు.లైటింగ్ తదితర సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. మొదటి సెంటర్ నందు 222 మంది, రెండవ సెంటర్ నందు 104 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 11 మంది,కస్తూరిబా విద్యాలయంలో 6 మంది ఇన్విజిలేటర్ల ను నియమించినట్లు తెలిపారు.పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు నడుమ పరీక్షలు జరుగుతాయన్నారు. కావున విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాల్సిందిగా తెలియజేశారు.

## పట్టణంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాట్ల ను పరిశీలించిన టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



**మడకశిర మార్చి 14 సీమ వార్త** పట్టణం లోని కొత్త మసీదు ఎదురు చింతపండు ఆంజనేయులు కాంపౌండ్ లో ఆదివారం సాయంత్రం 5-30 గంటలకు నియోజకవర్గంలో ఉన్న ముస్లిం మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు . ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్నటువంటి ముస్లిం మైనార్టీ సోదరులందరూ తప్పకుండా హాజరుకావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పట్టణ కన్వీనర్ చైర్మన్ క్లస్టర్ కౌన్సిలర్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

....రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి సురేష్ కుమార్.





**పుట్టపర్తి మార్చి 14: సీమ వార్త :** విద్యార్థులు వినియోగదారుల రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి సురేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి మండల లోని జగరాజుపల్లి కస్తూరిబాయి గాంధీ పాఠశాల నందు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ఉపాధ్యాయురాలు పూజారి పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ సురేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం 2019 గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని ఉత్పత్తుల వివరాలు పరిశీలించాలని మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉద్యోగ దారులు ఏమైనా సమస్యలే ఎదురైనప్పుడు జిల్లా రాష్ట్ర మరియు జాతీయ వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ లో ఫిర్యాదు చేసుకోవచ్చున్నారు. ఈ చట్టం ప్రకారం వినియోగదారులకు భద్రత హక్కు ,సమాచారం పొందే హక్కు, ఎంపిక హక్కు, పరిహారం పొందేందుకు హక్కు ఉందని తెలిపారు. అనంతరం భోజనం డాక్టర్ భాను కిరణ్ మాట్లాడుతూ కల్తీ ఆహారం తీసుకోవడంపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం స్వచ్ఛమైన మరియు నాణ్యమైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం అన్నారు .అంతేకాక ఇటీవల కాలంలో మార్కెట్లో కల్తీ ఆహార పదార్థాలు పెరుగుతున్నాయని కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల జీవిత సమస్యలు అలర్జీలో విషపూరిత ప్రభావాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఏదైనా కల్తీ ఆహారం గురించి అనుమానం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు లేదా వినియోగదారుల సభ్యులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబాయి కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో 10 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు - ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్





**ధర్మవరం రూరల్ మార్చి 14 (సీమవార్త):** జిల్లా కలెక్టర్, డీఈఓ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో పదవ తరగతి పరీక్షలను విద్యార్థులు రాయడానికి 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు 4, ప్రభుత్వ పాఠశాలలు 6 కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా సమయం ఉదయం 9 గంటల నుండి 12-45 నిమిషముల వరకు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు అందరూ కూడా ఆయా పరీక్షా కేంద్రాలలో ఉదయం 8:30కే చేరుకోవాలని తెలిపారు. ఈ విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని తెలిపారు. ఎక్కడ కూడా ఆలస్యంగా పంపకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వివరాలను తెలుపుతూ కాలేజీ సర్కిల్ వద్ద గల జీవి ఈ జెడ్పి గర్ల్స్ ఉన్నత పాఠశాల, సంజయ్ నగర్ లో బిఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాల, సంజయ్ నగర్ లో బి ఎస్ ఆర్ బాలికల ఉన్నత పాఠశాల, కొత్తపేటలో గల పురపాలక బాలికల ఉన్నత పాఠశాల, కొత్తపేటలోని ఎస్ పి సి ఎస్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల,ఎర్రగుంట, బత్తలపల్లి రోడ్డు కాకతీయ విద్యానికేతన్, పుట్టపర్తి రోడ్ యశోద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, సిద్దయ్యగుట్టలోని జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, రేగాటిపల్లి రోడ్డు జీవానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, సుందరయ్య నగర్ లోని శ్రీ గణేష్ పురపాలక ఉన్నత పాఠశాల లో పరీక్షా కేంద్రాలు కలవని తెలిపారు. కావున విద్యార్థులు గమనించి సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.

## ఎల్పిజి సంక్షోభాన్ని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలీ. డి ఎచ్ పి ఎస్ డిమాండ్



**మడకశిర మార్చి 14 సీమ వార్త:** శ్రీ సత్య సాయి జిల్లా. దేశవ్యాప్తంగా ఎల్పిజి కొరత కారణంగా ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలం అయ్యాయని డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్పిజి సంక్షోభం తీవ్ర మవు తున్నందున,గ్యాస్ సమస్య పరిష్కరించడానికి ప్రధాన మంత్రి,మరియు పెట్రోలియం మంత్రి వెంటనే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.దేశం ఇంత పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటు -న్నప్పుడు ప్రధాని మౌనం వహించడం సరికాదన్నారు. దేశంలో ఎల్పిజి సంక్షోభం లేదని కేంద్ర ప్రభుత్వం నిరంతరం అబద్ధాలు చెబు తోందనడానికి దేశా వ్యాప్తంగా సిలిండర్ల కోసం క్యూలో నిలబడ్డ ప్రజలే నిదర్శనమని అన్నారు. పశ్చిమాసియా సంఘర్షణల నేపథ్యంలో ఎల్పిజి సంక్షోభంపై పార్లమెంటులో ప్రతిపక్షాలు గట్టిగా చర్చజరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అగ్రరాజ్యం అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా మోడీప్రభుత్వం విదేశాంగ విధానాలను నీరు గార్చుతోందని,జాతీయ ప్రయోజనాలను తాకట్టుపెట్టి భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని అన్నారు,గ్రామీణ భారత దేశానికి ఉపాధి హక్కులను కల్పించే లక్ష్యంతో రూపొం దించిన ఈ పథకంలో, కేంద్ర ప్రభుత్వం తన ఆర్థిక బాధ్యతను తగ్గించుకునే చర్యలకు స్వస్తి చెప్పాలని ఉపాధి హామీ పథకాన్ని బలహీన పరిచే చర్యలను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు రవి తండ్రిని పరామర్శించిన టిడిపి జిల్లా అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



**మడకశిర మర్చి 14 సీమ వార్త** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మడసర ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు వ్యక్తిగత సహాయకులు రవికుమార్ తండ్రి అంజినప్ప విశ్రాంత ఉపాధ్యాయులు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు, విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

## చైనా దేశములో మెరుస్తున్న ధర్మవరశీ చేనేత చీరలు - డిజైనర్ నాగరాజు



**ధర్మవరం రూరల్ మార్చి 14 (సీమవార్త):** ధర్మవరం చైనా దేశ రాజధాని బీజింగ్ , గాంఘ్జుహౌ నగరములో లో 2026 సంవత్సరం మార్చి నెల 14 నుండి 16 వరకు 3 రోజుల పాటు జరుగుతున్న వసంత్ మేళా అను కార్యక్రమం నకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లోని శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణమునకు చెందిన జూజారే నాగరాజు పాల్గొన్నారు. ఆ చైనా దేశం నుంచి పలు వివరాలను మీడియాకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మన దేశ సాంస్కృతి, సంప్రదాయాలలో ఒకటైన చేనేత వృత్తిని అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచంలోని అన్నీ దేశాలవారికి చూపించే విదంగా, మన కేంద్ర ప్రభుత్వం వారి ఆలోచనలలో భాగంగా, చైనా లోని ఈ నగరములలో ఒక చేనేత మగ్గమును ఏర్పాటు చేసి, మన ధర్మవరం చేనేత పట్టు చీరల ప్రదర్శన మరియు తయారీ విధానం అక్కడ చైనా దేశాల ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రపంచంలో టెక్నాలజీ పరంగా ఎంతో ముందుంటున్న చైనా వారు మన చేనేతను వారి దేశానికి ఆహ్వానం పలకడం మన దేశానికి ఎంతో గర్వకారణం అని డిజైనర్ జూజారే నాగరాజు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. చేనేత లోని డిజైన్ డెవలప్మెంట్ నందు జాతీయ అవార్డు అందుకున్న ధర్మవరం వాసి జూజారే నాగరాజు, మన ధర్మవరం పేరును ప్రపంచ వ్యాప్తంగా మరింత ఉన్నత స్థాయిలో మారు మ్రేగేలా చేయాలనీ ధర్మవరం చేనేత కార్మికులందరూ, చేనేత పట్టణ ప్రముఖులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాహనాలు తనిఖీ చేపట్టిన ఎస్సై హుస్సేన్



**టి సుండుపల్లి మార్చి 14 సీమ వార్త :** మండల పరిధిలోని బైరవ గుట్ట మలుపు వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన రికార్డులు తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని ఎస్సై హుస్సేన్ తెలిపారు. అలాగే మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని సూచించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**లేపాక్షి సీమావార్త :**జనసేన పార్టీ ఆవిర్భవించి నేటికి 13 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిం దని, 2014లో 'ప్రశ్నిం చడానికే పార్టీ' అంటూ సామాజిక మార్పే లక్ష్యంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనసేన ను దీనిని స్థాపించారు. ప్రారంభంలో ఎదురు దెబ్బలు తగిలినా, ఓటమిని జయించి 2024 ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్తో చారిత్రక విజయాన్ని అందుకున్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'జనసేన పార్టీ' ఓ స్పెషల్ వీడి యోను షేర్ చేసింది. 'జనసేన లేకుండా తెలుగు రాష్ట్రాల రాజకీయాలు ఉండ వు' అని పేర్కొంది. ఈ వేడుకలను లేపాక్షి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో జనసేన 13వ ఆవి ర్భావ దినోత్సవం నిర్వహించి, అంబే ద్కర్ విగ్రహం పక్క నున్న స్తూపం దగ్గర కేక్ కట్ చేసి జెండా ఆవిష్కరణ చేసి జనసేన నాయకులు సైనికులు సీనియర్ నాయకుడు లోకేష్ ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపు కున్నారు. లేపాక్షిలో జనసేన 13వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ అంబేద్కర్ గ్రహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్య క్షుడు బి. నరేష్ కుమార్, మల్లికార్జున, కే నరేష్ బాబు, కొండపల్లి చంద్ర, మైదుగోళం రవి, శివ, త్రినేత్ర లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

**– జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.**

**ధర్మవరం మార్చి 14, సీమ వార్త :**జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా.. ధర్మవరం పట్టణంలోని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తో పాటు కార్యకర్తలు అభిమానులు వెంటరాగా భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జనసేన పార్టీ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్, ఆర్టీసీ బస్ స్టాండ్ మీదుగా సాయి బాబా గుడి సర్కిల్, అక్కడి నుండి కళాజ్యోతి సర్కిల్, గాంధీనగర్, కదిరి గేట్, తేరు బజార్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగింది. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, జనసేన పార్టీ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ విలాసవంతమైన జీవితాన్ని పక్కనపెట్టి పేద ప్రజలు అభివృద్ధికై పాటుపడాలని రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమని, కోట్ల ఆదాయాన్ని తృణప్రాయంగా త్యజించి సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ లక్ష్యంగా పనిచేస్తూ నిజాయితీ గల నాయకుడిగా ఎదిగారని తెలిపారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి కార్యకర్త గ్రామ, గ్రామాల్లో, వార్డులలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. యువత, రైతులు, కార్మికులు మరియు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం జనసేన పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి కార్యకర్త మరింత ఉత్సాహంతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవ చేయాలని కోరారు.





# సీతారాముల కళ్యాణం విగ్రహ.. ప్రతిష్ట లో సుగవాసి,,, చప్పిడి సోదరులు...

**– అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం విగ్రహ ప్రతిష్ట**

**టి సుండుపల్లె మార్చి 14 సీమ వార్త :** మండల పరిధిలోని సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు.మండల కేంద్రానికి సమీపంలోని కంచిపాటివాండ్లపల్లెలో శనివారం నూతనంగా నిర్మించిన రామా ఆలయంలో సీతమ్మ ,రామలక్ష్మణుల విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట,చేసి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితులు భానుమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు.శాస్త్రక్తంగా పేద పండితులచే కళ్యాణ మహోత్సవాన్ని, సదాశివరాజు దంపతులు, మల్లి రాజు దంపతులు,పట్టు వస్త్రాలు తలంబ్రాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.కళ్యాణాన్ని తిలకించేందుకు గ్రామస్తులతో పాటు మండల ప్రజలు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. గ్రామస్తులు ప్రసాద్ బాబుకు డప్పు వాయిద్యాలతో బాణసంచాలు పేలుస్తూ, గజమాలలతో ఊరిలోకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో పాటు మండల ప్రజలను భగవంతుడు చల్లగా చూడాలని టెంకాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు,స్థానికులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు,మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు,మాజీ మండల అధ్యక్షుడు మంత్రి తిరుమలరెడ్డి శివారెడ్డి, రామచంద్రయ్య,వెంకటేశ్వర్లు నాయుడు,రైతు సేవా సంఘం మండల అధ్యక్షుడు సుబ్బారామరాజు,తోట రవీంద్ర,చెన్నంశెట్టి వెంకటరమణ,జనసేన వీర మహిళ రెడ్డిరాణి,కో– క్లస్టర్ మహేష్ వర్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# నిరుద్యోగులతో కార్పొరేట్ వ్యవస్థలు చెలగాటం.

**– కార్పొరేట్ ఆప్టికల్ చైన్ లెన్స్కర్ట్ వ్యవస్థ ధర్మవరంలో వద్దు – సిపిఐ నాయకులు**

**ధర్మవరం రూరల్ మార్చి 14 (సీమవార్త):** చిన్న పట్టణాల్లో కార్పొరేట్ వ్యవస్థలు విస్తరించడం వల్ల స్థానికంగా ఉన్న నిరుద్యోగులు జీవితాల్లో అంధకారం అలముకుంటుందని.. బతుకు తెరువు లేక రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆప్టికల్ షాపులు మరియు యజమానుల సంఘం కార్యవర్గ సభ్యులు ఆవేదన చెందారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని పుట్టపర్తికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేస్తున్న కార్పొరేట్ ఆప్టికల్ చైన్ లెన్స్కర్ట్ వ్యవస్థ కార్యాలయం ముందు ఆప్టికల్ షాపులు ఉ యజమానుల సంఘం కార్యవర్గ సభ్యులు నిరసన కార్యక్రమం చేశారు. వీరికి సంఘీభావంగా వామపక్ష నాయకులు సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మధు, మంజు, లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, వస్త్ర దుకాణ సంఘ నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆప్టికల్ యజమానులు గుడిపాటి సురేష్ , శ్రీకాంత్ రెడ్డి, హరి మాట్లాడుతూ..స్థానిక చిన్న , మధ్య తరహా ఆప్టికల్ షాపులు ద్వారా ప్రజలకు సేవలందిస్తూ వస్తున్నామన్నారు. ఈ క్రమంలో ఉన్నపలంగా కార్పొరేట్ ఆప్టికల్ చైన్ లెన్స్కర్ట్ వ్యవస్థ ధర్మవరంలో ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టడం బాధాకరమన్నారు. ఈ కార్పొరేట్ వ్యవస్థలు పట్టణంలో ఏర్పాటు చేయకుండా ఇప్పటికే స్థానిక ప్రజాప్రతినిధులకు, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, లేబర్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులకు వినతి పత్రం కూడా అందించామన్నారు. సుమారు 200 కుటుంబాలకు సంబంధించి 2000 మంది ఆప్టికల్ ద్వారా ఉపాధి పొందుతున్నట్లు వారు వివరించారు. కార్పొరేట్ వ్యవస్థ ఏర్పాటు చేస్తే వీరందరూ కూడా రోడ్డున పడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో భారీ పెట్టుబడులు, తక్కువ ధరలు, కార్పొరేట్ విధానాలతో పనిచేసే లెన్స్కర్ట్ వంటి సంస్థ ప్రవేశం వల్ల అసమాన పోటీ ఏర్పడి, స్థానిక ఆప్టికల్ షాపులు మూతపడే ప్రమాదం ఉంది. దీనివల్ల పెద్ద ఎత్తున ఉపాధి నష్టం, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక అస్థిరత ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. కార్పొరేట్ వ్యవస్థను ఏర్పాటు చేస్తే ఆ కార్యాలయం ముందు ధర్నాలు, నిరసన కార్యక్రమాలుతో పాటు పదిమంది ఉపాధి కోసం ప్రాణ త్యాగాలు కూడా చేయడానికి సిద్ధమన్నారు. స్థానికంగా వందల కుటుంబాల జీవనోపాధిని కాపాడేందుకు ఈ అంశాన్ని తక్షణమే ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పరిశీలించి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. అనంతరం సిపిఐ నాయకులు మధు మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో కార్పొరేట్ వ్యవస్థలు చలగాటమాడడం పై దుయ్యబట్టారు. ఎన్నో కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఉందని హెచ్చరించారు. వీరి జీవనోపాధికి భంగం వాటిల్లకుండా పాలకులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆప్టికల్ యజమానుల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# దేశాభివృద్ధికి పన్ను నిధులు వినియోగించబడతాయి: అవ్వారు మంజునాథ్

**బళ్లారి, మార్చి 14 సీమవార్త:** ప్రభుత్వం వసూలు చేసే పన్ను నిధులు దేశం యొక్క సర్వతోముఖాభివృద్ధికి వినియోగించబడతాయని బళ్లారి జిల్లా వాణిజ్య, పరిశ్రమల మండలి అధ్యక్షుడు అవ్వారు మంజునాథ్ తెలిపారు. బళ్లారి జిల్లా వాణిజ్య, పరిశ్రమల మండలి ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వ ఆదాయపు పన్ను శాఖ బళ్లారి కార్యాలయం శుక్రవారం నాడు వ్యాపారులు మరియు పారిశ్రామికవేత్తలతో కలిసి నిర్వహించిన 'అవుట్‌రీచ్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అన్ని రకాల పన్నులు దేశానికి ఆర్థిక వనరులుగా నిలుస్తాయి. దేశ ఆర్థిక భవిష్యత్తును నిర్ణయించడంలోనూ, అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడంలోను,దేశ భద్రత, అభివృద్ధి, విజ్ఞానశాస్త్రం, ఆరోగ్యం, విద్య, పరిపాలన, రహదారులు, వ్యవసాయం, పరిశ్రమలు మరియు మౌలిక సదుపాయాల వంటి డజన్ల కొద్దీ రంగాలలో ఈ పన్ను నిధులు ఖర్చు చేయబడుతున్నాయన్నారు. అయితే, కొత్త ఆదాయపు పన్ను చట్టాలు, విధానాలు, నిబంధనలు మరియు షరతులపై మరింత అవగాహన అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంలోని నిపుణులతో చర్చించడం ద్వారా, ఆదాయపు పన్నుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని పొందడం ద్వారా మరియు సమస్యలకు పరిష్కారాలను కనుగొనడం ద్వారా మనశ్శాంతి అభిప్రాయ వ్యక్తం చేశారు. ఆదాయపు పన్ను శాఖ బళ్లారి డిప్యూటీ కమిషనర్ 'ఇన్‌కాంటాక్స్' శివశంకర్ మాట్లాడుతూ, ఆదాయపు పన్ను చెల్లింపుల విభాగంలో ప్రస్తుతం కృత్రిమ మేధస్సు సాంకేతికతను వినియోగిస్తున్నట్లు తెలిపారు. పన్ను చెల్లింపుల కోసం ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పన్ను చెల్లింపుదారులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఆదాయపు పన్ను అధికారి సత్యనారాయణ, ఆదాయపు పన్ను శాఖకు సంబంధించిన కొత్త చట్టాలు, నిబంధనలు మరియు విధానాలను వివరించారు. అలాగే శాఖ కల్పిస్తున్న వివిధ సదుపాయాలు, రాయితీలను గురించి తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న వారిలో ఎస్. దొడ్డనగౌడ, డాక్టర్ మర్చంట్ మల్లికార్జున గౌడ, అనంతుల సుధాకర్, జి. రాఘవేంద్ర రెడ్డి, హెచ్. మహారుద్రగౌడ, కృష్ణకాంత్ తదితరులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు. బళ్లారి జిల్లా వాణిజ్య, పరిశ్రమల మండలి పన్ను కమిటీ ఛైర్మన్, చార్టర్డ్ అకౌంటెంట్ (సి ఏ) కె. రాజశేఖర్ సభికులకు స్వాగతం పలికారు. మండలి గౌరవ కార్యదర్శి కె.సి. సురేష్‌బాబు వందన సమర్పణ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు సొంత గిరిధర్, సంయుక్త కార్యదర్శి వి. రామచంద్ర, కోశాధికారి నాగల్లి రమేష్, వివిధ సంస్థల ప్రతినిధులు మరియు పన్ను సలహాదారులు (టాక్స్ ప్రాక్టీషనర్) పాల్గొన్నారు.




## జాతీయ లోక్ అదాలతో 282 కేసులు పరిష్కారం- సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు .

**ధర్మవరం రూరల్ మార్చి 14 (సీమవార్త):** పట్టణంలోని ధర్మవరం కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 282 కేసులను పరిష్కారం చేయడం జరిగిందని సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ నందిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలకు రెండు బెంచ్ లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం నుంచి రాత్రి 7 గంటల వరకు ఈ అదాలత్ జరిగిందని వారు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలతో పలు కేసుల వివరాలను తెలుపుతూ గొడవల కేసులు 77, సారాయి కేసులు 49 (రూ .2,96,681 రూపాయలు), చెక్ బౌన్స్ కేసులు 6(రూ.4,57,000), భరణం కేసులు రెండు (20,000 రూపాయలు), ఇసుక కేసులు 4(పదివేల రూపాయలు) భార్యాభర్తల రాజి కేసు ఒకటి, ఈపీలు 2 (62 లక్షల రూపాయలు), బ్యాంకు రుణాల కేసులు 10(రూ.8,92,270), సివిల్ కేసులు 01 (రూ.1,82,00,000) పెట్టి కేసులు 130 (రూ.4,71,640) మొత్తము విరిసి 20082 కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలతో తూది తీర్పు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదాలత్ కమిటీ సభ్యులు బాలసుందరి భార్గవి శంకరయ్య , శివకుమార్ ,సీనియర్, జూనియర్, న్యాయవాదులు, కోర్టు పరిధిలోని 10 పోలీస్ స్టేషన్లో సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారించడమే ముఖ్య ఉద్దేశం టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ

**మడకశిర మార్చి 14 సీమ వార్త:** పట్టణంలో చీపులె ట వార్డులో తాగునీటి సమస్య పట్ల ఆరాధిసి వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. వద్ర పాళ్యం వార్డులో మోటార్ల రిపేరి మరియు నూతనంగా బోరు వేయించడం గురించి అధికారులకు సూచించారు. మార్కెట్ యార్డ్ దగ్గర పాల శుద్ధి కేంద్రం ను పరిశీలించి పాలు కల్తీ జరగకుండా పాల ఉత్పత్తి చేయాలని పాల ఉత్పత్తి కేంద్రం వారికి సూచించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు కేంద్రాన్ని పరిశీలించి సకాలంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతు చేసి అంది ఇవ్వాలని సూచించారు. మల్ల నాయకనపల్లి మరియు యాదవ కాలనీ మరియు చీపులెట్టి వార్డులలో తాగునీటి సమస్య గురించి ప్రజల నుంచి వినతులు రావడంతో తాగునీటి సమస్య రాకుండా చూడాలని సూచించారు. వంట గ్యాస్ సిలిండర్లు సకాలంలో ప్రజలకు పంపిణీ చేయాలని సాయిబాబా టెంపుల్ వద్ద ఉన్న హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ వారితో మాట్లాడి సకాలంలో సిలిండర్లు పంపిణీ చేయాలని సమస్య లేకుండా సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు కౌన్సిలర్లు కన్వీనర్ క్లస్టర్ ఇంచార్జిలు నాయకులు పాల్గొన్నారు.






## నగరంలో ఆటో ఎల్పిజి గ్యాస్ బంద్... ఆందోళనలో ఆటో డ్రైవర్లు

**బళ్లారి, మార్చి 14 సీమ వార్త:** వంటకు ఉపయోగించే వాణిజ్య సిలిండర్లే కాకుండా, నగరంలో ఆటో ఎల్పిజి గ్యాస్ నిల్వలు కూడా ఖాళీ అయ్యాయి. తగినంత నిల్వలు అందుబాటులో లేకపోవడం వల్ల, నగరంలోని ఆరు ఆటో ఎల్ పి జి కేంద్రాలు మూతపడ్డాయి. దీంతో గ్యాస్ తో నడిపే వాహనదారులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. గతంలో లీటరు ధర రూ. 63 ఉండగా, ఇప్పుడు అది రూ. 12 పెరిగి రూ. 75కి చేరింది. ఆటో డ్రైవర్లు గ్యాస్ బంకులకు వస్తున్నప్పటికీ, నిల్వలు లేకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఇప్పటికే బళ్లారిలో గ్యాస్ సరఫరా సగానికి పైగా తగ్గిపోయింది; ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే, ఆటోల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉంది. అసలు గ్యాస్ నిల్వలు ఎప్పుడు వస్తాయనే సమాచారం డీలర్ల వద్ద కూడా లేదు




## అక్కంపల్లి ప్రజల దాహం తీర్చిన చప్పిడి సోదరులు



**టి.సుండుపల్లి మార్చి 14 సీమ వార్త:** మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో కొద్ది రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడింది. ఈ సమస్యను గ్రామ ప్రజలు ఇటీవల టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు మరియు టిడిపి మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యను తెలుసుకున్న వెంటనే స్పందించిన చప్పిడి సోదరులు సంబంధిత అధికారులతో మాట్లాడి బోరు మరమ్మత్తులు చేయించారు. శనివారం సాయంత్రం మోటార్‌ను ప్రారంభించి గ్రామ ప్రజలకు తాగునీరు అందేలా చేశారు. దీంతో అక్కంపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

# వ్యాక్సిన్ పై అపోహలు వీడండి.

....బాలికలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

....కురుగుంట పీ.హెచ్.సిలో వ్యాక్సినేషన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత

...వ్యాక్సిన్ పై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశం

....కస్తూరిబా పాఠశాల అదనపు భవనాలు, సిసి రోడ్డు నిర్మాణాల పరిశీలన





**అనంతపురం మార్చి 14 సీమ వార్త:** హెచ్.పి.వీ వ్యాక్సిన్ పై అపోహలు వీడి 14 నుంచి 15ఏళ్ల లోపు బాలికలు ప్రతి ఒక్కరూ వేయించుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని కురుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళల ఆరోగ్య రక్షణ కోసం ప్రారంభించిన హెచ్.పి.వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అక్కడ వైద్యులతో మాట్లాడి వ్యాక్సిన్ ఎంత మందికి వేయించారు.. పిల్లల తల్లిదండ్రులు దీనిపై ఏమంటున్నారు వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వైకల్ (గర్భాశయ) క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను నివారించడంలో ఈ వ్యాక్సిన్ ఎంతో కీలకమైందన్నారు. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా దినోత్సవం రోజున దీనిని ప్రారంభించారన్నారు. 14సంవత్సరాలు వయసు పూర్తి అయి 15సంవత్సరాల వయసు లోపల కలిగిన బాలికలకు ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. ఈ వ్యాక్సిన్ గురించి మొదట చెప్పినప్పుడు చాలా మందిలో అపోహలు ఏర్పాడ్డాయన్నారు. కరోనా వ్యాక్సిన్ వేయించుకున్న వారికి గుండెపోటు వస్తోందన్న ప్రచారం కూడా జరిగిందన్నారు. కానీ ఈవ్యాక్సిన్ల వలన ఎలాంటి ప్రమాదం ఉండదని.. ఇటీవల పెరిగిపోతున్న క్యాన్సర్ వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి ఉచితంగా అందిస్తోందన్నారు. ప్రైవేట్ గా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలంటే సుమారు 12 వేల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. ఇటీవల మహిళల్లో క్యాన్సర్ వ్యాధి ఎక్కువగా కనిపిస్తోందన్నారు. ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇటీవల బసవతారకం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించినట్టు చెప్పారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఉచితంగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని.. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. పిల్లల తల్లిదండ్రులకు దీనిపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. అనంతరం కురుగుంట కస్తూరిబా బాలికల జూనియర్ కళాశాల అదనపు భవనాలను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని... ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అలాగే పాపంపేట, వివేకానంద నగర్ లో 20లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సిసి రోడ్డును స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.

**ఎమ్మెల్యే సునీతను కలిసిన సహకార పరపతి సంఘం సభ్యులు**

రుద్రంపేట, తాడిమర్రి వ్యవసాయ సహకార పరపతి సంఘాల నూతన కమిటీ సభ్యులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. రుద్రంపేట నూతన అధ్యక్షునిగా నియమితులైన కాటిగాని కాలువ శ్రీనివాసులు, సభ్యులు ఆలమూరు బాల నరసింహులు, కక్కలపల్లి పేట వన్నూరప్ప మరియు తాడిమర్రి నూతన అధ్యక్షునిగా నియమితులైన కునుకుంట్ల శ్రీనివాస రెడ్డి, సభ్యులు పిన్నదరి రమణ, మరువపల్లి లక్ష్మీనారాయణ గార్లు స్థానిక మండల నాయకులతో కలిసి అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. తమకు పదవులు ఇచ్చినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన కమిటీకి ఎమ్మెల్యే సునీత శుభాకాంక్షాలు తెలిపారు. రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ.. మెరుగైన సేవలు అందించాలని సూచించారు....

# మొరంపై కన్ను అధికారులే దన్ను

జేబులు నింపుకుంటున్న అక్రమార్కులు

పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్ అధికారులు

యథేచ్ఛగా తరలుతున్న మట్టి




**సారంగాపూర్ :** ప్రభుత్వ భూములు, గుట్టలపై అక్రమార్కులు కన్నేశారు. అక్రమంగా మొరం మట్టి తరలించి జేబులు నింపుకొంటున్నారు. రెవెన్యూ, మైనింగ్ యంత్రాంగం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని జామ్ కరిశలగుట్ట, సారంగాపూర్‌లోని అంబవాయి చెరువు, దేవుల్లగుట్ట, బీరవెల్లి గుట్ట, స్వర్ణలో అటవీ, ప్రభుత్వ భూముల నుంచి శని, ఆదివారాలు అక్రమార్కులు మొ రం మట్టిని తరలిస్తున్నారు. మై నింగ్‌శాఖ అనుమతి తప్పనిసర న్న నిబంధన ఉన్నా.. దానిని యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు తవ్వకాలు జరుపుతున్నారు. గ్రామంలో మొరం మట్టి ఒ క్కొక్క ట్రాక్టర్‌కు రూ.350 నుంచి రూ.400, దూరప్రాంతాలకు అయితే రూ.1000 నుంచి రూ.2వేలు, టిప్పర్ మట్టికి రూ.10 వేలకు విక్రయిస్తున్నారు. నిత్యం లక్షల విలువ చేసే మట్టిని తరలిస్తుండడం గమనార్హం. అధికారుల కళ్లేదుట మట్టి దందా జరుగుతున్న అడ్డుకొనే వారే లేరు.

**గుట్టలు, చెరువులు ఖాళీ**

సారంగాపూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. పునాదులు నింపేందుకు మట్టి అవసరం. రోజు ఇళ్ల నిర్మాణాలకు వందకుపైగా ట్రాక్టర్లు తరలిపోతున్నాయి. గ్రామాల్లో గుట్టలు కరిగిపోతున్నాయి. ప్రభుత్వ భూములు, చెరువుల్లో పెద్ద గుంతలు ఏర్పుతున్నాయి. దీంతో ప్రమాదకరంగా మారడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మొరంమట్టి రవాణాకు కొందరు అక్రమార్కులు జేసీబీలు, ట్రాక్టర్లును కొనుగోలు చేయడం గమనార్హం. మొరం మట్టి పెద్ద మొత్తంలో అక్రమ రవాణ జరుగుతున్న అధికారులు మూమూళ్ల మత్తులో మునిగి తేలుతున్నరన్న ఆరోపణలు గుప్పుమంటున్నారు. అధికారులు పట్టించుకొని మొరం మట్టి దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**మైనింగ్ శాఖ అనుమతి ఇవ్వాలి..**

మొరం తవ్వకాలకు మైనింగ్‌శాఖ అధికారులు పర్మిషన్ ఇవ్వాలి. మొరం అవసరం ఉన్న వారు దరఖాస్తు పెట్టుకుంటే మైనింగ్ శాఖ అధికారులకు పంపుతాం. అక్కడి నుంచి పర్మిషన్ వస్తే మొరం తవ్వుకోవడానికి వీలు ఉంటుంది. సారంగాపూర్ మండలంలోని మొరం తరలించడానికి ఎలాంటి అనుమతులు లేవు. మొరం మట్టి అక్రమ దందాను అరికట్టడానికి చెక్‌పోస్టులు పెట్టాం. -- సంధ్యారాణి, తహసీల్దార్, సారంగాపూర్.

# ఇంకా పక్షం రోజులే..
# ఏదులాపురం మున్సిపాలిటీ లక్ష్యం చేరుకునేనా ?

**ఖమ్మం :** 2025-26 సంవత్సరానికి గాను మున్సిపల్ రాష్ట్ర శాఖ నిర్దేశించిన లక్ష్యం ఏదులాపురం మున్సిపాలిటీ చేరుకునేనా అనే సందేహం మున్సిపల్ సిబ్బందిలో వ్యక్తం అవుతుంది. రాష్ట్ర శాఖ నిర్దేశించిన గడువు మరో పక్షం రోజులు మాత్రమే ఉండడంతో ఈ మేరకు టార్గెట్ చేరుకునేందుకు మున్సిపల్ యంత్రాంగం మల్లగుల్లాలు పడుతుంది. ముఖ్యంగా ఇంటి పన్ను వసూలు, ట్రేడ్ లైసెన్సుల జారీ, త్రాగునీటి నల్లాల ఆన్‌లైన్ వంటి నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకుగాను సిబ్బంది తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. 2025 మార్చి నుండి 2026 మార్చి వరకు రాష్ట్ర మున్సిపల్ శాఖ ఏదులాపురం మున్సిపాలిటీకి ఇంటి పన్నులకు సంబంధించి రూ.8.21 కోట్లను టార్గెట్ పెట్టడం జరిగింది. పాత పంచాయతీల పన్నువసూళ్లను ఆధారంగా లక్ష్యాన్ని ఇచ్చారు. అయితే నేటి వరకు రూ.4.18 కోట్ల ఇంటి పన్నులు వసూలు కావడం జరిగింది. అంటే దాదాపుగా 47 శాతం మాత్రమే లక్ష్యాన్ని చేరుకోవడం జరిగినట్లు అయింది. 100కు 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాలు జారీ చేయడంతో మిగిలిన పక్షం రోజుల్లో రూ.4.20 కోట్ల నిధులను ఇంటి పన్నులను వసూలు చేయాల్సి ఉంది.

దీనికి తోడు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 340 వ్యాపార సముదాయాలు ఉన్నట్లు గుర్తించినప్పటికీ వాటిలో కేవలం 200 వ్యాపార సముదాయాలకు మాత్రమే ట్రేడ్ లైసెన్సులు జారీ చేయగా మరో 140 వ్యాపార సముదాలకు ట్రేడ్ లైసెన్సులు జారీ చేయాల్సి ఉంది. వీటితో పాటు మున్సిపాలిటీ పరిధిలో 32 వార్డుల్లో కలిపి అధికారుల గణాంకాల ప్రకారం 6,700 త్రాగునీటి నల్ల కలెక్షన్లు ఉండగా నేటి వరకు కేవలం 3 వేల నల్లాలను మాత్రమే ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. ఇలా అనేక ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలకు దూరంగా ఉండటం ప్రస్తుతం మున్సిపల్ అధికారులు, సిబ్బందిని ఆలోచనలోకి నెట్టేసింది. ప్రధానంగా మున్సిపాలిటీ సిబ్బంది సరిపడా లేకపోవడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది.




**తీవ్రంగా వేధిస్తున్న సిబ్బంది కొరత**

ప్రస్తుత 32 వార్డుల మున్సిపాలిటీ పరిధిగాను కనీసం 72 మంది వివిధ సెక్షన్లలో కలిపి ఉద్యోగులు సేవలు అందించాల్సి ఉండగా కేవలం 12 మంది మాత్రమే సేవలు కొనసాగిస్తున్నారు. దీంతో అనేక పన్ను వసూలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు ఆశించిన మేర ముందుకు సాగడం లేదు. 32 వార్డులకు గాను 32 మంది వార్డ్ ఆఫీసర్లు ఉండాల్సి ఉండగా కేవలం ఐదు ఆరుగురితో మాత్రమే నెట్టుకొస్తున్నారు. వీరికి సైతం ఇతర అనేక సెక్షన్లు అప్పగించడంతో ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్నట్లు మున్సిపల్ నిర్వహణ కొనసాగుతుంది. ఏది ఏమైనా అత్యంత రెవెన్యూ గల మున్సిపల్ కావడం పన్ను చెల్లింపులకు ప్రజల నుండి మంచి స్పందన సైతం కనబడుతున్నప్పటికీ పన్ను వసూలు చేసే సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఈ ఆర్థిక సంవత్సరానికి మున్సిపాలిటీ టార్గెట్ రీచ్ అవుతుందా లేదా అనేది వేచి చూడాలి.

## యోగ జ్ఞాన విద్యకు ఆయుధం..!!

-మొదటిపేజీ తరువాయి





సృష్టించవచ్చని ఆయన తన ప్రసంగంలో వివరించారు. యోగా యూనివర్సిటీ ఆఫ్ ది అమెరికాస్ ప్రో వైస్ ఛాన్సలర్ యోగా ఆచార్య డాక్టర్ ఎం. కె. నాగరాజరావు ముఖ్యోపన్యాసం చేశారు. భారతీయ సంప్రదాయాలలో పాతుకుపోయిన ప్రామాణిక యోగ విద్యకు ప్రపంచ కేంద్రాలుగా మారే బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వంటి సంస్థల సామర్థ్యాన్ని ఆయన హైలైట్ చేశారు.ప్రముఖ హోలిస్టిక్ హెల్త్ కన్సల్టెంట్ మరియు సైంటిస్ట్ డాక్టర్ దక్షిణ మూర్తి; లైఫ్ కోచ్ మరియు బెంగళూరులోని యో.ఫిట్ సహ వ్యవస్థాపకురాలు ఢ సీఈవో డాక్టర్ సప్న ప్రియదర్శి ఉన్నారు; నివారణ ఆరోగ్య సంరక్షణ, మానసిక శ్రేయస్సు మరియు సమగ్ర జీవనంలో యోగ శాస్త్రాల పెరుగుతున్న ప్రపంచ ఔచిత్యాన్ని వారు చర్చించారు.స్కూల్ ఆఫ్ యోగిక్ సైన్సెస్ ఢ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ డైరెక్టర్ డాక్టర్ యోగి దేవరాజ్ ప్రత్యేక ప్రసంగం చేశారు, వారు పాఠశాల యొక్క దార్శనికత మరియు విద్యాపరమైన రోడ్‌మ్యాప్‌ను ప్రదర్శించారు. ఈ చౌరవ జాతీయ విద్యా విధానం తో సమలేఖనం చేయబడిందని మరియు యోగ శాస్త్రాలు మరియు భారతీయ జ్ఞాన వ్యవస్థలలో నిర్మాణాత్మక విద్యా విద్య మరియు పరిశోధనలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా, విశ్వవిద్యాలయం డిప్లొమా ఇన్ యోగా, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ యోగిక్ సైన్స్, ఎం ఎస్ సి . వంటి అనేక కొత్త విద్యా కార్యక్రమాలను ప్రారంభించినట్లు కూడా ప్రకటించింది. యోగిక్ సైన్స్‌లో, మరియు ఇంటిగ్రేటెడ్ వేదిక్ కౌన్సెలింగ్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా. ఈ కార్యక్రమాలు యోగ తత్వశాస్త్రం, అభ్యాసం, చికిత్స, కౌన్సెలింగ్ మరియు ఆరోగ్యం మరియు వెల్నెస్‌కు సంబంధించిన ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలలో సమగ్ర శిక్షణను అందించడానికి రూపొందించబడ్డాయి.యోగ-ఆధారిత సంపూర్ణ ఆరోగ్యం, నివారణ వైద్యం మరియు సమగ్ర విద్య రంగాలలో పరిశోధన, శిక్షణ మరియు సామాజిక విస్తరణ కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు, ఈ పాఠశాల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థలతోనూ, శ్రీ సత్యసాయి ట్రస్ట్‌తోనూ సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రైవే(రే )టు...చూచి రాత ను చూసేదేవరు..!!

-మొదటిపేజీ తరువాయి



ప్రత్యేక స్టైల్ కూడా ఉందనే ప్రచారం జోరుగా నడుస్తోంది.ఇక్కడి పరీక్షా కేంద్రాలకు వచ్చే ఇన్విజిలేటర్లను కూడా లొంగదీసుకుని అంతర్గతంగా మాస్ కాపీయింగ్ కు పాల్పడతారనేది ప్రజల్లో కూడా చర్చ జరుగుతోంది.ఓడి చెరువు మండలంలో మొత్తం మూడు పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్నాయి.722మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు సిద్ధమయ్యారు.అయితే ప్రత్యేక శ్రద్ధ చూపి కొంతమంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేందుకు కష్టపడి చదువుతుంటారు. కొంతమంది పరీక్షా కేంద్రంలో మాస్ కాపీయింగ్ కు పాల్పడి పరీక్ష రాసి ఉత్తమ ఫలితాలు సాధిస్తుంటారు.కష్టపడి చదివే విద్యార్థులు,మాస్ కాపీయింగ్ కు పాల్పడి ఉత్తమ ర్యాంకులు సాధించే విద్యార్థులకు తేడా లేకుండా పోతోందనే అభిప్రాయాన్ని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయాన్ని విద్యాశాఖ ఉన్నతాధికారులు గుర్తించి మాస్ కాపీయింగ్ కు ప్రోత్సహించే పరీక్షా కేంద్రాల లో ప్రత్యేక నిఘా ఉంచి వాటిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.అంతేగాక మాస్ కాపీయింగ్ ప్రేరేపించే పరీక్షా కేంద్రాలను భవిష్యత్తులో రద్దు చేయాలనే అభిప్రాయాన్ని కూడా కొంతమంది వ్యక్తం చేస్తున్నారు.అంతేగాక మాస్ కాపీయింగ్ కు పాల్పడితే విద్యార్థుల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారుతుంది.వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రాబరీ కేసులో నలుగురు అరెస్టు
## రూ.13.35 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

**సూర్యాపేట :** రాబరీ కేసు సూర్యాపేట జిల్లా సిసిఎస్, ఆత్మకూరు పోలీసులు ఛేదించారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేసారు. నిందితులపై తొమ్మిది కేసులు వున్నట్లు గుర్తించారు. కేసు వివరాలు అరెస్టు వివరాలను జిల్లా ఎస్పీ నరసింహ వెల్లడించారు. నిందితులు కంచుకొమ్ముల సంతోష్, కంచుకొమ్ముల గణేష్, షేక్ నశ్రీన్, కంచుకొమ్ముల సాయికిరణ్ ఒక ముఠాగా ఏర్పడి ఆటోలను దొంగలించి ప్రయాణం చేస్తూ ఒంటరిగా ప్రయాణిస్తున్న వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుంటారు. వృద్ధ మహిళ ను బెదిరించి ఆభరణాలు దొంగలించడం, దొంగలించిన ఆటోలోనే తిరుగుతూ రాత్రివేళ తాళాలు వేసిన ఇండ్లలో దొంగతనం చేస్తారని అన్నారు. సూర్యాపేట కోదాడ ప్రాంతాలకు చెందిన వీరు ముఠాగా ఏర్పడి ఈనెల 6 తేదీన ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని కోటి నాయక్ తండ శివారులో ఒక వృద్ధురాలిని ఆటోలో ఎక్కించుకుని కొంత దూరము తీసుకువెళ్లి వృద్ధురాలని చంపుతామని బెదిరించి ఆమె నోరు మూసి ఆమె మెడలో ఉన్న వెండి గొలుసు దొంగలించుకున్నారు. దీనిపై ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో రాబరీ దొంగతనం కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జిల్లా సిసిఎస్ పోలీసులు ఆత్మకూరు పోలీసులు నేరానికి పాల్పడ్డ వారిని టెక్నాలజీ ద్వారా గుర్తించి శనివారం ఉదయం 6 గంటల సమయంలో ఆత్మకూరు మండల పరిధిలోని ఎనుబాముల గ్రామ స్టేజీ వద్ద సిసిఎస్ ఇన్స్పెక్టర్, ఆత్మకూరు ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టుకున్నారు. నిందితులనుంచి 3 లక్షల విలువైన 18 గ్రాముల బంగారం, 5 లక్షల విలువైన 1.5 కేజీల వెండి మరియు 4 లక్షల విలువైన 3 ఆటొలు, 50 విలువైన ట్యాబ్, ల్యాప్ టాప్, 1 బైకు, 1 టీవి, 2 సెల్ ఫోన్లు సీజ్ చేసారు.

## విట్ట శ్రీనివాస్ రెడ్డి అంతిమయాత్రలో
## ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి :** తన చివరి మజిలీకి శ్రీనివాస్ రెడ్డి ని భుజాలపై మోసిన ఎమ్మెల్యే.కన్నీటి పర్యంతమై కడసారి వీడ్కోలు చెప్పారు.తెలియని పాశం వెంటపడి రుణం తీర్చుకో మంటుంది నీ భుజం మార్చుకోమంటుంది అని ఆనాడు ఆచార్య ఆత్రేయ రాసిన గీతం నేటికీ ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టిస్తుంది.సరిగ్గా అలాంటి సన్నివేశమే నేడు పెద్దమందడి మండలం అమ్మపల్లి లో చోటుచేసుకుంది.ఎంతో మంది మదిలో సుస్థిర స్థానం సంపాదించుకొని ప్రజా నాయకుడిగా పేరొంది అశువులు బాసిన నాయకుడి అంతిమయాత్రలో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని శ్రీనివాస్ రెడ్డి పాడేమోశారు×బిశ్రీనివాస్ రెడ్డి మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం రాత్రి అమ్మపల్లి చేరుకునీ ఆయన మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.శనివారం ఉదయం 10 గంటలకు అమ్మపల్లి చేరుకొని ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు.మూడు, నాలుగు గంటల పాటు అక్కడే ఉన్న ఎమ్మెల్యే ఆయన పాడె మోసి కన్నీటితో చివరి వీడ్కోలు పలికారు.ఆస్తుల కంటే ఆప్తులను సంపాదించుకోవడమే అసలైన జీవితం అని శ్రీనివాస్ రెడ్డి అంతిమ యాత్ర కనులకు కట్టినట్లుగా చూపించిందంటూ ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు